Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
- బ్యూరో ఇన్‌చార్జిలు
- స్టాఫ్ రిపోర్టర్లు
- ఆర్‌సి ఇన్‌చార్జిలు
- మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 263 | హైదరాబాద్ | శుక్రవారం 07 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఆగస్టు 15న కొత్త రేషన్‌కార్డులు

సంగారెడ్డిలో పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు పంపిణీ: ఉత్తమ్

హైదరాబాద్: రేషన్ లబ్ధిదారులకు ల్యామినేటెడ్ కార్డుల పంపిణీని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వాతంత్య్ర దినోత్సవం నాడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డిలో అధికారికంగా ప్రారంభిస్తారు. అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఏకకాలంలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మార్గదర్శకాల్ని గురువారం జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు

- మిగతా 2వ పేజీలో

# ఇరకాటంలో కాంగ్రెస్!

## ముందు నుయ్యి.. వెనుక గొయ్యి.. తెలంగాణకు కర్ణాటక సెగ

అసమ్మతి చెక్ పెట్టే వ్యూహం.. మంత్రి పదవులతో పాటు నామినేటెడ్ పందేరం

తెరపైకి కాంపెన్సేషన్ ప్యాకేజీ.. ముందస్తుగా హామీ ఇచ్చే అవకాశం

**తెలంగాణలో అధికార కాంగ్రెస్ పరిస్థితి ఇరకాటంలో పడింది. అసమ్మతి సెగకు భయపడి మంత్రివర్గ విస్తరణ అంశాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టినా.. తాజాగా కర్ణాటకలో చోటు చేసుకున్న పరిణామాలు తెలంగాణ కాంగ్రెస్‌ను కూడా భయపెడుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే సీనియర్లు అలకపాన్పు ఎక్కే ప్రమాదం ఉందన్న భయం ఒక వైపు.. అసలు పదవులే ఇవ్వకుంటే ఆ అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనతో ఏం చేయాలో తోచని స్థితిలో పడిపోయింది.**





(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంపెన్సేషన్ ప్యాకేజీ పద్ధతిలో ముందుకు సాగాలనే నిర్ణయించినట్లు సమాచారం. తాను అనుకున్నట్లుగా మంత్రివర్గంలో కొత్తవారికి ఛాన్స్ ఇస్తూనే.. ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో చోటు ఇస్తానని హామీ ఇస్తూ అసమ్మతికి చెక్ పెట్టాలనే వ్యూహాన్ని అధిష్ఠానం ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

### కర్ణాటక పాఠం..

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కాంగ్రెస్ హైకమాండ్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణ సీఎంకు కూడా ఆందోళనను కలిగింది. ముఖ్యమంత్రిగా డి.కె. శివకుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేపట్టిన కేబినెట్ విస్తరణలో కొత్తవారికి, యంగ్ లీడర్లకు అవకాశం కల్పిస్తూ 19 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పటికీ, బెర్తులు దక్కని సీనియర్ ఎమ్మెల్యేలు రాజీనామా బాట పట్టడం కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్ర అలజడి సృష్టించింది. సీనియర్లు, మాజీ మంత్రులు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కడమే కాక, ఎమ్మెల్యే పదవులకూ వీడ్కోలు పలికే వరకు పరిస్థితి వచ్చింది.

### కొత్త వ్యూహంతో..

కర్ణాటక పరిణామాలను పరిశీలించిన తర్వాత తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ అనే తేనెతుట్టెను కదలించినా.. కదలించకపోయినా కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కర్ణాటక తరహా అసమ్మతి సెగలు రేగకుండా కొత్త వ్యూహంతో ముందడుగు వేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి కాంపెన్సేషన్ ప్యాకేజీ వ్యూహాన్ని తెరపైకి తెస్తున్నారు. కేవలం కేబినెట్ బెర్తులు ఇవ్వడమే కాకుండా, పదవులు రాని ముఖ్య నేతలకు ముందే స్పష్టత ఇచ్చి, వారికి పవర్ ఫుల్ నామినేటెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, జిల్లా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు, లేదా ప్రభుత్వ సలహాదారు పాత్రలను ఆఫర్

- మిగతా 2వ పేజీలో



## సుంకాలు రీఫండ్

అమెరికా సుప్రీం ఆదేశంతో 9.5 లక్షల కోట్లు వెనక్కి

ట్రంప్ ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

వాషింగ్టన్, ఆగస్టు 6: ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీంతో అమెరికా ప్రభుత్వం సుంకాలను రీఫండ్ చేస్తుంది. సుప్రీంకోర్టుకు ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. ఇందులో భాగంగా ఇప్పటికే వంద బిలియన్ డాలర్లు (రూ.9.5 లక్షల కోట్లకుపైగా) దిగుమతిదారులకు వెనక్కి ఇచ్చేసింది. రెండోసారి అధికారంలోకి

- మిగతా 2వ పేజీలో



## ప్రధాని విదేశీ పర్యటన ఖర్చు 550 కోట్లు!

2026లోనే 74.58 కోట్లు

రాజ్యసభలో కేంద్ర సహాయ మంత్రి మార్గరిట

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 నుంచి 2026 వరకు విదేశీ పర్యటనలకు రూ.550 కోట్లకు పైగా ఖర్చయిందని, 2026 ఆర్థిక సంవత్సరంలోనే ఈ ఖర్చు 74.58 కోట్లు దాటిందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరిట తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానంగా గురువా రం రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2026 మే నెలలో ప్రధాని ఐదు దేశాల పర్యటన ఖర్చు అత్యధికంగా రూ.17.46 కోట్లయ్యింది. ఆ సమయంలో ప్రధాని ఐదు దేశాల్లో పర్యటించారు. 2021లో రూ.36 కోట్లు, 2022లో

- మిగతా 2వ పేజీలో

# ఓఆర్ఆర్‌లో నిర్వహణ లోపం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కనిపిస్తోంది

ఎక్కడికక్కడ వాహనాలు నిలపడంతో ప్రమాదాలు

అన్ని రకాల రహదారులను ఒకే వ్యవస్థలోకి తీసుకురావాలి

హెచ్‌ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ సరిగా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ నిర్వహణలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓఆర్ఆర్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని రకాల రోడ్డు నెట్‌వర్క్‌లను ఒకే వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని సీఎం స్పష్టం

- మిగతా 2వ పేజీలో



# రేవంత్ ఢిల్లీ టూర్లు.. తెలంగాణకు తెచ్చిందేమిటి?

## తెలంగాణ ప్రయోజనాలు ఢిల్లీ చేతుల్లో బందీ

యాచించి కాదు.. శాసించే నాయకత్వమే తెలంగాణకు అవసరం

జయశంకర్ ఆశయాలే బీఆర్ఎస్‌కు మార్గదర్శకం

కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని నమ్మిన జయశంకర్

జయశంకర్‌కు నిజమైన నివాళి

తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతిలో పెట్టడమే: కేటీఆర్



**తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ముందు తాకట్టు పెట్టే రాజకీయాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి 32 నెలల్లో 75 సార్లు ఢిల్లీకి వెళ్లారని, దాదాపు ప్రతి 13 రోజులకు ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. "ఢిల్లీకి సామంతులు కాకుండా స్వతంత్రులు కావాలి" అని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఆయన ఎప్పుడూ చెప్పేవారని పేర్కొన్నారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని, జీఆర్ఎంబీ ద్వారా

- మిగతా 2వ పేజీలో



## బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాల్సిందే: కవిత

సరూర్‌నగర్, బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో వచ్చే బడ్జెట్ సమావేశాల్లోపు ఆమోదించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వెయ్యి కార్లతో 'చలో ఢిల్లీ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై

- మిగతా 2వ పేజీలో





# జెన్-జీ దేశ వ్యతిరేకులు కాదు

నేటి యువకులు ఎంతో నిజాయితీపరులు

వారిపై నాకు గుడ్డి నమ్మకం ఉంది

పరస్పర గౌరవంతో చర్చించుకున్నప్పుడే సమస్యలకు పరిష్కారం

ముంబై సదస్సులో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**ఒకవేళ జెన్-జెడ్ ఆందోళనలు చేస్తుంటే, వారు కచ్చితంగా దేశ వ్యతిరేకులు కాదు. వారు మనవారే. మన భావితరానికి ప్రతినిధులు. ప్రస్తుతతరం కంటే యువత ఎంతో నిజాయితీపరులు. వారిపై నాకు గుడ్డిగా.. అపారమైన నమ్మకం ఉంది. ఇరుపక్షాలు ఒకరి అభిప్రాయాలను ఒకరు వినేలా అర్థవంతమైన చర్చలు జరగాలంటే కరుణ, అవ గాహన, పరస్పర గౌరవం అవసరం. సమాజాన్ని చట్టం శాసించదు. సమాజమే చట్టాన్ని శాసిస్తుంది. దేశ బడ్జెట్‌లో 6% విద్యారంగానికే కేటాయించాలి.**

# సుంకాలు రీఫండ్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక ట్రంప్ భారీ సుంకాలతో విరుచు కుపడి, 166 బిలియన్ డాలర్లను పపంచ దేశాల నుంచి వసూలు చేశారు. పరిమితులు దాటి సుంకాలను విధించారని గతేడాదే సుప్రీంకోర్టు ట్రంప్ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వసూలు చేసిన సొమ్ము తిరిగి ఇవ్వాల్సిందేనని కోర్టు ఆదేశించింది. దిగుమతి పేరిట విధించిన భారీ సుంకాలతో అమెరికా ఖజానాలో రోజుకు రూ.4,538 కోట్లు వచ్చాయి. చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ లాంటి దేశాల నుంచి ఈ సుంకాలను వసూలు చేశారు. కోర్టు నిర్ణయంతో సుంకా లను రీఫండ్ చేస్తుండడంతో అన్నిదేశాలు హర్షం వ్యక్తం చేశాయి.

# ప్రధాని విదేశీ పర్యటన ఖర్చు 550 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

రూ.55 కోట్లు, 2023లో రూ. 93 కోట్లు, 2024లో రూ.109 కోట్లు, 2025లో రూ.180 కోట్లకు పైగా అత్యధికంగా ఖర్చయింది. 2026కి సంబంధించిన గణాంకాలు తాత్కాలికమేనని, బిల్లుల ఖరారు తరువాత ఖర్చును కచ్చితంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా 2021 నుంచి ఇప్పటివరకు ప్రధాని విదేశీ పర్యటనల్లో 316 అవగాహన ఒప్పందాలు జరగగా, 2021 నుంచి 2025 వరకు జరిగిన ఒప్పందాల ఎఫ్‌డీఐ విలువ 381.8 బిలియన్ డాలర్లుగా ఉంది.

# ఆగస్టు 15న కొత్త రేషన్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. '15వ తేదీన ఉదయం అధికారిక కార్యక్రమాలు, సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌భవన్‌లో జరిగే 'ఎట్ హోమ్' నేపథ్యంలో రేషన్ కార్డుల పంపిణీని మధ్యాహ్నం 2-4 గంటల మధ్యలో నిర్వహించాలి. కార్యక్రమం ముగిసిన వెంటనే నియోజకవర్గాల వారీగా పంపిణీ చేసిన రేషన్‌కార్డుల సంఖ్య, ఫొటోలు, కార్యక్రమ నివేదికను వెంటనే సమర్పించాలి' అని ఉత్తమ్ అధికారులకు స్పష్టం చేశారు.

# ఇరకాటంలో కాంగ్రెస్!

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ద్వారా అసంతృప్తికి చెక్ పెట్టాలని భావిస్తున్నారు. సర్దుబాటు ప్రక్రియ కేబినెట్ విస్తరణకు ముందే పూర్తయితే, ప్రమాణ స్వీకారం రోజున డ్రామాలు జరగకుండా నివారించవచ్చనేది కాంగ్రెస్ ప్లాన్. అంతేకాకుండా, సామాజిక సమీకరణల పరంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయకుండా జాగ్రత్త పడుతున్నారు. మంత్రివర్గ విస్తరణ రోజునే ఎవరికి ఏ పదవి లభిస్తుందో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించడం ఒక్కటే సరైన మార్గమని భావిస్తున్నట్లు సమాచారం. కేవలం కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ పాతకాపులను గౌరవిస్తూ, రాజీనామాల వేడి తగ్గించే సమగ్ర ప్యాకేజీతోనే రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు.

# బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాల్సిందే: కవిత

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. దేశంలో సామాజిక న్యాయం కోసం కొత్త ఉద్యమానికి ఈ సభ నాంది పలుకుతుందన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు సహా అన్నివర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి వెంటనే ఆమోదించాలని కోరారు. ట్యాంక్‌బండ్‌పై జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్; జ్యోతిరావు, సావిత్రీబాయి పులే దంపతులకు భారతరత్న పురస్కారాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ ఢిల్లీ టూర్లు.. తెలంగాణకు తెచ్చిందేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న అన్యాయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ఇప్పటికే ఆధారాలతో వివరించారని చెప్పారు. ఢిల్లీ పార్టీల చేతుల్లో తెలంగాణ మళ్లీ తల్లడిల్లుతోందని, తెలంగాణ కోసం పుట్టిన నిఖార్సయిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చినా, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, అప్పులు, అభివృద్ధి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మిగులు రాష్ట్రమని బీపీఆర్ విఠల్ అధ్యయనాలు నిరూపించాయని, నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నా ప్రభుత్వం వాటిని వినియోగించలేకపోతోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

### జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి..

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. సార్ ఆశయాల సాధనే ఆయనకు అందించే నిజమైన నివాళి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. జయశంకర్ సార్‌తో పదేళ్ల పాటు కలిసి పనిచేసే అదృష్టం తనకు దక్కిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఒక ఎన్‌సైక్లోపీడియా, గొప్ప ఉపాధ్యాయుడని కొనియాడారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా భావించిన జయశంకర్ సార్, ఆయనకు గాడ్ ఫాదర్‌లా మార్గనిర్దేశనం చేశారని చెప్పారు. స్వయం సమృద్ధి, ఆత్మగౌరవం, స్వయం పాలన అనే మూడు దశల ద్వారా తెలంగాణ సమాజాన్ని జయశంకర్ సార్ విశ్లేషించారని, పాలమూరు వెనుకబాటుతనాన్ని కూడా అదే కోణంలో వివరించారని అన్నారు. 2006, 2008 ఉప ఎన్నికల సమయంలో ఉద్యమానికి భావజాల వ్యాప్తి, ఆందోళన, డెమోక్రటైజేషన్ అనే మూడు పార్శ్వాలు ఉన్నాయని జయశంకర్ సార్ చెప్పారని గుర్తు చేశారు. "యాచించి కాదు.. శాసించి తెలంగాణ సాధించాలి" అనే ఆలోచనను కేసీఆర్‌లో నూరిపోసిన వ్యక్తి ఆయనేనన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించిన రోజు జరిగిన సంఘటనలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అరెస్టు, హన్మకొండలో ధర్నా, జయశంకర్ సార్ ఇంటికి వెళ్లిన ఘటనలు తన జీవితంలో భావోద్వేగ క్షణాలని చెప్పారు. "ఉద్యమం భాస్వరంలా మండుతుంది.. తెలంగాణ తప్పక వస్తుంది" అని జయశంకర్ సార్ తమకు ధైర్యం చెప్పారని, శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలతో ఉద్యమం విజయవంతమైందన్నారు. ఢిల్లీలో జాతీయ మీడియాకు తెలంగాణ చరిత్రను, హైదరాబాద్ రాష్ట్ర ప్రత్యేకతను, ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను, ఆంధ్రతెలంగాణ విలీనానికి గల కారణాలను జయశంకర్ సార్ ఆధారాలతో వివరించేవారని తెలిపారు.

# జెన్- జీ దేశ వ్యతిరేకులు కాదు

## నేటి యువకులు ఎంతో నిజాయితీపరులు

- వారిపై నాకు గుడ్డి నమ్మకం ఉంది
- పరస్పర గౌరవంతో చర్చించుకున్నప్పుడే సమస్యలకు పరిష్కారం
- ముంబై సదస్సులో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్




ముంబై, ఆగస్టు 6 : దేశంలోని యువతరానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎ స్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ మద్దతు తెలిపారు. ఆందోళనలు, నిరసనలు చేపట్టినంత మాత్రాన యువతను (జెన్- జీ) దేశ వ్యతిరేకులుగా పరిగణించకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. వారు మన సంతతి అని, మన తర్వాతి తరమని పేర్కొన్న ఆయన, వారి ఆందోళనలను తప్పకుండా పరిష్కరించాలని స్పష్టంచేశారు. గురువారం ముంబైలో జెన్- జీ, జెన్- ఆల్ఫా యువకుల తో నిర్వహించిన సదస్సులో ఆయన కీలక వ్యాఖ్యలుచేశారు. నేటి యువత, ముఖ్యంగా జెన్- జీ, జెన్ -ఆల్ఫా తరాల వారు ఎంతో నిజాయతీపరులని, వారిపై తనకు గుడ్డిగా.. అపారమైన నమ్మకమున్నదని భగవత్ అన్నారు. ఇరుపక్షాలు ఒకరి అభిప్రాయాల ను ఒకరు వినేలా అర్థవంతమైన చర్చలు జరగాలంటే కరుణ, అవగాహన, పరస్పర గౌరవం అవసరమని నొక్కిచెప్పారు. యువ త ఏదైనా విషయంపై గళంమెత్తుతోందంటే, అది వ్యతిరేకత కోసం కాదని, వ్యవస్థలో మెరుగుదల కోసమేనని భావించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో తమ గళా న్ని వినిపించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, యువత నిరసనలు చేయవద్దని తాను చెప్పడం లేదని వివరించారు. తమ కాలంలో పెద్దల మాటకు ప్రాధాన్యం ఇచ్చేవారమని, అయితే నేటి జెన్- జీ ప్రతి అంశా నికి తార్కిక వివరణలు, సమాధానాలు కోరుకుంటోందన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం, నిరసనలు తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కులేనని చెప్పుకొచ్చారు. ఇటీవల నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో విద్యార్థులు దేశవ్యాప్తంగా భారీఎత్తున నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిరసన లు చేస్తున్నారనే కారణంతో జెన్- జీ యువతను దేశద్రోహులుగా ముద్రవేయడం సరైం ది కాదని ఆయన స్పష్టం చేశారు. యువత లేవనెత్తే సమస్యలను వినడం, పరిష్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హితవు పలి కారు. 'ప్రపంచ ఏకీకరణలో యువత పాత్ర-భారతీయ మార్గం' అనే అంశం పై జరిగిన ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వందకు పైగా నగరాల నుంచి దాదాపు 2 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో భగవత్ ముఖాముఖి నిర్వహించా రు. విద్య వాణిజ్య కార్యకలాపం కాకూడదని ఆయన చెప్పారు. అందరికి విద్యను అందించడం తలకుమించిన భారం అవుతున్నా, సమాజం కూడా విద్యావ్యాప్తికి బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశ బడ్జెట్‌లో 6 శాతం విద్యారంగానికే కేటాయించాలని భగవత్ చెప్పారు. తప్పుడు సమాచారాన్ని విస్తృతంగా ప్రచా రం చేస్తున్న సోషల్ మీడియాను కట్టిడి చేసేందుకు చట్టాలు మాత్రమే సరిపోవని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్‌ఫ్లూయన్స ర్లు బాధ్యతగా వ్యవహరించి తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూడాలన్నారు. చట్టాలతో దేనిపైనైనా నిషేధం విధిస్తే, అది పక్కదారిలో అందుబాటులోనే ఉంటుందన్నారు. దేశం సంక్షోభంలో ఉన్నప్పుడు జెన్ జీ ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పాకి స్తాన్, చైనాలతో భారత్ యుద్ధ సమయాలను ఉదహరించారు. పాకిస్తాన్ పౌరులు మన శత్రువులు కారని, మానవత్వం ఎక్కడైనా ఒక్కటేనని చెప్పారు. స్వలింగ సంపర్కు లు సమాజంలో ఉంటారని, వారిని సమాజంలో భాగంగా చూడాలన్నారు. చట్టం ఎప్పుడూ సమాజాన్ని శాసించదని, కాని సమాజమే చట్టాన్ని శాసిస్తుందని చెప్పారు. సదస్సులో యువకులతోపాటు వివిధ రం గాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# ఆంధ్రామయం!

- పనులన్నీ ఏపీ కాంట్రాక్టర్లకే.. తెలంగాణలో సమర్థులైన కాంట్రాక్టర్లు లేరా?
- బీఆర్ఎస్ హయాంలోని అధికారులు, కాంట్రాక్టర్లనే కాంగ్రెస్ కొనసాగిస్తున్నది
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 6 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత సుమారు రూ. 92 వేల కోట్ల విలువైన పనులు చేపడితే, అం దులో రూ. 82,500 కోట్ల వరకు పనులను ఏపీకి చెందిన కాంట్రాక్టర్లకే అప్పగిం చారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశర్‌రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీకి సన్నిహితమైన ఆంధ్రా కాంట్రాక్టర్లు పనుల విలువలో సుమారు 30 నుంచి 32 శాతం తమ వద్ద ఉంచుకొని, మిగిలిన పనులను తెలంగాణకు చెందిన చిన్న కాంట్రాక్టర్లకు సబ్ కాంట్రాక్టులుగా ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ సంపదలో 30 శాతం ఆస్థాన కాంట్రాక్టర్లే దోచుకుంటుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. యంగ్ ఇండియా స్కూల్స్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప లు చెప్పుకుంటున్నారని, సుమారు 200 పాఠశాలలకు సంబంధించిన రూ. 5 వేల కోట్ల విలువైన పనులను ఒకే ఆంధ్రా కాం ట్రాక్టర్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో సమ ర్థులైన కాంట్రాక్టర్లు లేరా?, వేల కోట్ల పను లు ఒకే వర్గానికి ఎందుకు కట్టబెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్- బీఆర్ఎస్‌ల మధ్య రహస్య అవినీతి బంధం కొనసాగుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మంత్రుల వరకు శాఖల వారీగా దోపిడీకి పాల్పడుతున్నారని, గత బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానా ల్లో పనిచేసిన అధికారులు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తులనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్‌గా నియమితులైన నరసింహారెడ్డి గతంలో కేటీఆర్‌తో సన్నిహితంగా తిరిగిన వ్యక్తి కాదా అని ప్రశ్నించారు. హరీష్‌రావు వద్ద దాదాపు తొమ్మిదిన్నరేళ్లు పీఏగా పనిచేసిన అశోక్‌రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వంలోనూ కీలక బాధ్యతలు ఇవ్వడంలోని ఆంతర్యమేంటని నిలదీశారు. ప్రత్యక్ష నియామక ఐఏఎస్ అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ, కన్‌ఫర్డ్ ఐఏఎస్ అధికారులకే కీలక పదవులు కట్టబెట్టడం కాంగ్రెస్ అవగాహనకు నిదర్శనమని ఆరోపించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మూసీ ప్రాజెక్టు పేరుతో తొలుత రూ. 10 వేల కోట్లను రెండు ప్యాకేజీలుగా, ఒక్కో ప్యాకేజీకి సుమారు రూ. 5 వేల కోట్లు కేటాయించారని, ఇప్పుడు మరో రూ. 11 వేల కోట్ల టెండర్లు సిద్ధంచేశారని తెలిపారు. మూసీలో చెత్త తొలగింపు పేరుతోనే మొత్తం రూ. 21 వేల కోట్ల ప్రజాధానాన్ని ఖర్చు చేయబోతున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు, ఉద్యోగులకు, రైతులకు, విద్యార్థులకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీ టెండర్లకు మాత్రం వేల కోట్ల ఎక్కడినుంచి తెస్తోందని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజల సొమ్ముతో అమెరికా పర్యటనకు వెళ్లారని, ఆయన ఎవరి డబ్బులతో విదేశాలకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌కో సీఎండీర, సింగరేణి సీఎండీలకు ఆటా కార్యక్రమంతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. దోచుకున్న సొమ్మును సర్దుబాటు చేసుకోవడానికే అధికారులు, మంత్రులు విదేశీ పర్యటనలు చేస్తున్నారా అని నిలదీశారు. అధికారుల తర్వాత సీఎం అమెరికా వెళ్తారనే ప్రచారం జరుగుతోందని, ఈ పర్యటనల ఉద్దేశాన్ని ప్రభుత్వం వెల్లడించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో లబ్ధిపొందిన కాంట్రాక్టర్లు, అధికారులు, మధ్యవర్తులే కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కొనసాగుతున్నారని చెప్పారు. టెండర్లు, కమీషన్లు, భూముల కేటాయింపులు, షెల్ కంపెనీలు, నియామకాలు, సబ్ కాంట్రాక్టులు, విదేశీ పర్యటనలపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



# ఓఆర్ఆర్‌లో నిర్వహణ లోపం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో హెచ్ఎండీఏ, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసీఎల్) అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "భూసేకరణ, రుణాలు, రోడ్ల నిర్వహణ సహా అన్ని అంశాలూ ఈ సిస్టంలోకి తీసుకురావాలి. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, నగరంలోని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, ఇతర రోడ్లు ఇందులోకి రావాలి. టీడీఆర్‌పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ చేయాలి. టీడీఆర్ ప్రక్రియ మొత్తాన్ని ఆన్‌లైన్ చేయాలి. ఈ ప్రక్రియలో అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ వ్యవస్థను రూపొందించాలి. రేడియల్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి. కొంగర కలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకూ రేడియల్ రోడ్ 1ను డిసెంబరు 9 లోగా పూర్తి చేయాలి. రహదారుల నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు. రోడ్లకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంచే చర్యలు చేపట్టాలి. బుద్వేల్ ఇంటర్‌ఛేంజ్ ట్రంపెట్ అత్యంత కీలకం. ఎలివేటెడ్ కారిడార్స్ 1, 2 పనులు వేగవంతం చేయాలి. బంజారాహిల్స్ నుంచి శిల్పా లేఅవుట్ రోడ్ పనులను త్వరగా మొదలు పెట్టాలి. రహదారుల అభివృద్ధిపైనే హైదరాబాద్ భవిష్యత్ ఆధారపడి ఉంది. భూసేకరణను వేగవంతం చేయాలి. అలసత్వం చూపించొద్దు. రోడ్ల ప్లానింగ్, నిర్మాణంలో ట్రాఫిక్ విభాగాన్ని ఇన్‌వాల్? చేయాలి. ల్యాండ్ పూలింగ్‌లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించొద్దు" అని సీఎం ఆదేశించారు.

# తెలంగాణ మళ్లీ ఢిల్లీకి కప్పం కట్టే పరిస్థితి వచ్చింది

- యాచించి కాదు.. శాసించే తెలంగాణే కావాలని జయశంకర్ సార్ బోధన
- తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతిలో పెట్టడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 6 : 'యాచించి కాదు.. శాసించే నాయకత్వమే తెలంగాణకు అవసరం' అని ప్రొఫెసర్ జయశంకర్ సార్ బోధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. జయశంకర్ సార్ తెలంగాణకు దిక్సూచి అని, ఆయన ఆశయాలే బీఆర్ఎస్‌కు మార్గదర్శకమన్నారు. జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ నిరంతరం పని చేస్తుందని చెప్పారు. తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతుల్లోపెట్టి, ఆయన నాయకత్వంలో ముందుకు తీసుకెళ్లడమే జయశంకర్ సార్‌కు అందించే నిజమైన నివాళి అని చెప్పారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. సీఎం రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ముందు తాకట్టు పెట్టే రాజకీయాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సీఎం అయిన తర్వాత రేవంత్ రెడ్డి 32 నెలల్లో 75 సార్లు ఢిల్లీకి వెళ్లారని, దాదాపు ప్రతి 13 రోజులకు ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. 'ఢిల్లీకి సామంతులు కాకుండా స్వతంత్రులు కావాలి' అని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఆయన ఎప్పుడూ చెప్పేవారని గుర్తు చేశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని, జీఆర్ఎంబీ ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ఇప్పటికే ఆధారాలతో వివరించారని చెప్పారు. ఢిల్లీకి సామంతుల్లా మారొద్దు.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని సూచించారు. ఢిల్లీ పార్టీల చేతుల్లో తెలంగాణ మళ్లీ తల్లడిల్లుతోందని, తెలంగాణ కోసం పుట్టిన నిఖార్సయిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్‌లో పోల్చినా, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, అప్పులు, అభివృద్ధి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మిగులు రాష్ట్రమని బీపీఆర్ విఠల్ అధ్యయనాలు నిరూపించాయని, నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నా ప్రభుత్వం వాటిని వినియోగించలేకపోతోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

### తెలంగాణకు దిక్సూచి..

జయశంకర్ సార్‌తో పదేళ్ల పాటు కలిసి పనిచేసే అదృష్టం తనకు దక్కిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఒక ఎన్ సైక్లోపీడియా, గొప్ప ఉపాధ్యాయుడని కొనియాడారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా భావించిన జయశంకర్ సార్, ఆయనకు గాడ్ ఫాదర్‌లా మార్గనిర్దేశనం చేశారని చెప్పారు. స్వయంసమృద్ధి, ఆత్మగౌరవం, స్వయం పాలన అనే మూడు దశల ద్వారా తెలంగాణ సమాజాన్ని జయశంకర్ సార్ విశ్లేషించారని, పాలమూరు వెనుకబాటుతనాన్ని కూడా అదే కోణంలో వివరించారని అన్నారు. 2006, 2008 ఉప ఎన్నికల సమయంలో ఉద్యమానికి భావజాల వ్యాప్తి, ఆందోళన, డెమోక్రటైజేషన్ అనే మూడు పార్శ్వాలు ఉన్నాయని జయశంకర్ సార్ చెప్పారని గుర్తు చేశారు. కేసీఆర్ అరెస్టు, హన్మకొండలో ధర్నా, జయశంకర్ సార్ ఇంటికి వెళ్లిన ఘటనలు తన జీవితంలో భావోద్వేగ క్షణాలని చెప్పారు. 'ఉద్యమం భాస్వరంలా మండుతుంది.. తెలంగాణ తప్పక వస్తుంది' అని జయశంకర్ సార్ తమకు ధైర్యం చెప్పారని, శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలతో ఉద్యమం విజయవంతమైందన్నారు. ఢిల్లీలో జాతీయ మీడియాకు తెలంగాణ చరిత్రను, హైదరాబాద్ రాష్ట్ర ప్రత్యేకతను, ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను, ఆంధ్ర విలీనానికి గల కారణాలను జయశంకర్ సార్ ఆధారాలతో వివరించేవారని తెలిపారు. 'మేము కొత్త రాష్ట్రం కోసం పోరాడటం లేదు.. రాష్ట్రాన్ని పునరుద్ధరించడానికి పోరాడుతున్నాం' అనే ఆయన మాటలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.



## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మదూకర్

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) జూలై 6**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ , డిప్యూటీ మేయర్ శ్రీమతి సల్ల రమ్య మహేష్ , మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్ , ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని, ఆయన త్యాగాలు, ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. జయశంకర్ గారి జీవితం యువతకు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత పట్ల జయశంకర్ చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్లు,అసిస్టెంట్ కమిషనర్ రాజ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## జయశంకర్ సార్ ఆశయ సాధనలో మమేకం కావాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్ట్ 6.**

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప విద్యావేత్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఏఓ శశికళ, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.



## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట ఆగస్టు6 (ప్రజా తీర్పు ప్రతినిధి వెంకట్ )**

నర్సంపేట పట్టణం మల్లంపల్లి రోడ్డులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ .. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని తెలంగాణ సిద్ధాంతకర్త, మన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు, తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను రగిలించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసి స్వరాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయులు ఆచార్య ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ అన్ని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరామోజ్ రోజారాణి, కాంపెల్లి వీణవిజేందర్ రెడ్డి, బీరం భరత్ రెడ్డి, పొన్నాల మనీషప్రకాష్, బాణాల ప్రసన్నశ్రీనివాస్, దొంగల రజితసురేష్, మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం, అఖిల భారత విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుదర్శన చారి, అధ్యక్షులు కేసోజు రావన్న, మొగలోజు కోటి లింగాచారి, శ్రీపెల్లి రవి, భద్రయ్య, రవీందర్, వడ్యాలపు నరేష్, కాసుల యుగంధర్, పబోజు సత్యనారాయణ, కాసుల లింగాచారి, దేవోజు హేమంత్, తదితరులు పాల్గొన్నారు..

# గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి

- వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత, ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలి.
- వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాజన్న జోన్-3 డిఐజీ సన్‌ప్రీత్ సింగ్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 06**




వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ మరియు ట్రయల్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన (క్వాలిటీ) దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా పటిష్ఠమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. ప్రతి కేసులో రూల్స్ ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో 5ఎస్ అమలును పరిశీలించిన డీఐజీ గారు ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఐలు, ఎస్ఐలు నిరంతరం చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

**భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీఐజీ.**

అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డీఐజీకి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.డిఐజి వెంట ఎస్పీ మహేష్ బి. గితే ,డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

## జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 6.**



తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ఆత్మగౌరవ పోరాటానికి మార్గదర్శిగా, ప్రజా చైతన్యానికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి భావజాల పునాది వేసిన మహనీయుడని అన్నారు. తెలంగాణ ప్రజలకు జరిగిన ప్రాంతీయ అసమానతలను శాస్త్రీయ ఆధారాలు, గణాంకాలతో దేశానికి వివరించి ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను చాటిచెప్పిన గొప్ప మేధావి అని కొనియాడారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా, పరిపాలనా నిపుణుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా సేవలందిస్తూ విద్యారంగంలోనూ విశిష్ట కృషి చేశారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ అంటే కేవలం ప్రత్యేక రాష్ట్రం మాత్రమే కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి, మహిళల సాధికారతతో కూడిన సమగ్ర అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. నిరాడంబర జీవనం, నిస్వార్థ సేవ, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, , జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం - ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 6 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**



నర్సంపేట, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నర్సంపేటలోని లీడ్ లైబ్రరీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ, విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి, సమాజ నిర్మాణానికి అత్యంత శక్తివంతమైన సాధనమని ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితమంతా ఆచరణలో చూపించారని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పుస్తక పఠనం, గ్రంథాలయ సంస్కృతిని చేరువ చేయాలనే లక్ష్యంతో లీడ్ ఫౌండేషన్ విద్యా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సమాజ నిర్మాణానికి విద్యే ప్రధాన మార్గమని, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## ఈహెచ్‌ఎస్ ఉద్యోగులు, పెన్షనర్లకు అధునాతన కంటి వైద్యం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 6.**



జగిత్యాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయ్‌మెంట్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) కింద జగిత్యాల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కంటి సంబంధిత సమస్యలకు అధునాతన పరికరాలతో చికిత్స, శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డా. ఎం.డి. ముదస్సిర్ ఉద్దీన్, ఎం ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ముత్యపు కంటి శస్త్రచికిత్సలను ఆధునిక 2.8 ఎంఎం మైక్స్ విధానంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ ఫాకో మెషీన్, జర్మనీ మైక్రోస్కోప్ వంటి అధునాతన పరికరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ అనంతరం తక్కువ సమయంలోనే డిశ్చార్జి చేసే సదుపాయం ఉందని, హార్ట్, షుగర్ సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోగులకు ఏసీ గదులు, అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈహెచ్ఎస్ ఉద్యోగులు, పెన్షనర్లు ఈ ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.



## కోరుట్ల మున్సిపాలిటీలో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**కోరుట్ల ఆగస్టు 06 (ప్రజాతీర్పు)**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన పోరాటం, అందించిన సిద్ధాంతాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఆయన దిక్సూచిగా నిలిచారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, డిప్యూటీ ఈఈ, టీపీఓ, ఆర్ఓ, జేఏఓ, ఎస్ఐతో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని జయశంకర్‌కు నివాళులర్పించారు.

# బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 6**



వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంచిర్యాల జోన్‌లోని బెల్లంపల్లి సబ్-డివిజనల్ ఏసీపీ, కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణను పరిశీలించి, ఏసీపీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు,వాటి పురోగతి, నిందితుల అరెస్టులు, ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద నమోదైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, ఆలస్యానికి గల కారణాలను ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను నాణ్యతతో కూడిన దర్యాప్తు నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్,మాట్లాడుతూ ప్రజల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నేరాల నియంత్రణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సివిల్ భూ వివాదాల్లో పోలీసులు అనవసర జోక్యం చేసుకోకుండా చట్టపరమైన విధానాల ప్రకారమే, వ్యవహరించాలని రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులను, ఆదేశించారు పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసు అధికారులతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- ముత్తారం సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా తీర్పు)**



అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, ఐసీడీఎస్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, ఆర్అండ్బీ, వీబీజీ--రామ్జీ పనుల పురోగతిని సమీక్షించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటించాలని సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా పైప్లైన్ వ్యవస్థలో ఉన్న లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అవసరమైన నిధుల మంజూరుకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైతే కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. వీబీజీ--రామ్జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమంలోని ఇంకుడు గుంతలు, పంటకుంటలు తదితర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం. రవీందర్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా తీర్పు):**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండి వ్యసన రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' పోస్టర్ను ఆవిష్కరించి అధికారులతో కలిసి వ్యసన నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సీపీఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజా తీర్పు):**



రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలో గురువారం నిర్వహించే విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి కమాన్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార ధోరణికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, వారి త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ విద్యార్థుల పట్ల అన్యాయం చేశాయని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్యను నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్మెంట్ కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్తో పాటు ఉప్పు కిరణ్, శివంగారి రాజేష్, ఊషణ అన్వేష్, రాజం మహంత్ కృష్ణ, ముస్త్యాల సంతోష్ కుమార్, భూతగడ్డ రాజ్ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దరుగుల రమేష్, సిందె శివసాయి, రేండ్ల వేణు, మధుకరన్, బొమ్మగోని శ్రీరామ్, హర్ష, దువ్వాసి విశాల్, దండ సతీష్, బెల్లాల వంశీ, మనోజ్, వినోద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహణ

**నర్సంపేట ఆగస్టు 6 (ప్రజా తీర్పు ప్రతినిధి వెంకట్ ):**



నర్సంపేట: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం టీజీఎస్డబ్ల్యూ ఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాల బాలుర విభాగం, నర్సంపేటలో ఘనంగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచి, సామాజిక న్యాయం, ప్రాంతీయ అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సంగాని కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్కు ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు.

# అర్చకులు రామాయణం శేషయ్య కాలం చేశారు

**(పగడాలరామారావు) ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి )ఆగస్టు 6**



గార్ల .. స్థానిక పట్టణ కేంద్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బజార్ లో నివాసం ఉంటున్న అర్చకులు రామాయణం శేషయ్య అనారోగ్యంతో కాలం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆయన కొంతకాలంగా చికిత్స పొందుచు పరమాపదించారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం బజార్లో గల ఆయన నివాసానికి పార్థివదేహాన్ని ప్రజల భక్తుల దర్శనార్థం ఉంచారు. తదుపరి అర్చకులు కీర్తిశేషులు రామాయణం శేషయ్య అంతిమయాత్ర నిర్వహించారు. అంతిమ చూపుకు హాజరైన వారు మాలోత్ రాములు నాయక్, పుల్లఖండం రమేష్ బాబు, స్థానిక మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు అజ్మీర బన్సీలాల్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు కందునూరి శ్రీనివాస్, పరుచూరి కుటుంబరావు కొండల్ లాయర్ హరి నాయక్, భోజ్యా నాయక్. పలువురు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జయశంకర్ పాత్ర కీలకమైనది: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**(వి వెంకటేష్ ప్రజాతీర్పు**

**మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కీలకపాత్ర పోషించారని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర కీలకమైనదని, తెలంగాణ ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేశారని, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రత్యేక పాత్ర పోషించారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ తెలంగాణగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహనీయుల ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా రావాలని తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ముందు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. తద్వారా పర్యావరణంలో కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, భావితరాలకు స్వచ్ఛమైన, సహజమైన సమతుల్య వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహింపు

**సింహపురి కాలనీ, ఆగస్టు 6 (ప్రజా తీర్పు)**

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రధాన స్ఫూర్తిదాత, ఉద్యమకారుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా శింమఃపూరి కాలనీలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్,ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, శంబిపూర్ రాజు చేతుల మీదుగా ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించి తెలంగాణ సిద్ధాంతాన్ని ప్రజల్లో బలంగా నాటారని కొనియాడారు. తన నిరాడంబర జీవితం, త్యాగం, సిద్ధాంత నిబద్ధతతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ, ధనరాజ్ యాదవ్, మురళి యాదవ్, రంగరాయ ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్కు ఘన నివాళులు అర్పించారు.



# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి

### ఘన నివాళులు అర్పించిన తొలి ఉద్యమకారులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి ఆగస్టు) 6**

గార్ల. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్. జయంతి సందర్భంగా గురువారంస్థానిక మండల కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పించిన తొలి ఉద్యమకారులు గట్టు అనంతరాములు, ఎర్ర బోయిన బిక్షమయ్య ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ స్థానికమండల సమన్వయ కమిటీ సభ్యులు పానుగంటి రాధా మహమ్మద్ ఖదీర్ బాబా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని తన రచనలు ప్రసంగాల ద్వారా తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపి ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప మేధావనీ ఆయన చూపిన మార్గం తెలంగాణ సమాజానికి చిరస్మరణీయ మైన స్ఫూర్తిగా నిలుస్తుందని నిలుస్తుందని తెలిపారు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలు సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన కలలు కన్న లక్ష్యాలను సాకారం చేయడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి వెంకట్ ముంగి రాములు దేవేందర్ సంగిశెట్టి ప్రభాకర్ చంద్రశేఖర్ వేణు తదితర నాయకులు పాల్గొని జోహార్లు అర్పించారు.

## ఆయిల్ పామ్ తోటల్లో మొదలైన దిగుబడి

**కోరుట్ల ఆగస్టు 06 (ప్రజాతీర్పు)**



కోరుట్ల మండలంలో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు జరుగుతున్న కేంద్రాన్ని ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలో 2022- 23 ఆర్థిక సంవత్సరంలో మొదటి సారిగా ఆయిల్ పామ్ తోటలను నాటడం జరిగిందని మొదటి సంవత్సరం లో తోటలను నాటిన రైతుల తోటల్లో గెలల దిగుబడి ప్రారంభం అయ్యింది, మొదట్లో ఆయిల్ పామ్ తోటలు నాటే అప్పుడు రైతులకు అనేక సందేహాలు ఉండేవని కానీ గెలల దిగుబడి ప్రారంభమై ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కంపెనీ కొనుగోలు చేయడం, ఎటువంటి మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారని, కొత్తగా ఆయిల్ పామ్ పెట్టాలనుకొనే రైతులు దిగుబడులు ప్రారంభమైన రైతుల తోటలను సందర్శించి మీ యొక్క దరఖాస్తులు ఇవ్వవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో లోహియా ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ, రైతులు అడువల మల్లేశం, చంద రమేష్ పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ కి మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 06**



జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాం భద్రుని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ అనారోగ్యం కి గురి కాగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను వారి స్వగృహం లో పరామర్శించారు.అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స తీసుకోవాలని సూచించారు.పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్,చాట్ల విజయ్ భాస్కర్,అంజి నాయక్ తవుటు లావణ్య గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, వెంగళాయిపేట ఉప సర్పంచ్ కుంచె రాజేందర్,నంచర్ల మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్,నాయకులు తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**జమ్మికుంట ఆగస్టు 06 ప్రజాతీర్పు**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 06**

టేకులపల్లి :సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత, పోషకాహార లోపం, చర్మ వ్యాధులు, దంత సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సలహాలు, మందులు అందజేశారు.అనంతరం విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత నివారణ, రుతుక్రమ పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.అనంతరం ఆహారాలను భద్రపరిచే గదిని వంటశాలను టాయిలెట్స్ ని పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు ఉపాధ్యాయులు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ సూపర్వైజర్లు గుజ్జా విజయ,ఏ ఎన్ ఎం లు సులోచన చంద్రకళ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 06**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాజన్న జోన్–3 డీఐజీ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డీఐజీకి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి తో స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ శ్రీ నవీన్ కుమార్ డీఐజీకి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం డీఐజీ స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే, ఐపీఎస్ గారు, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీర ప్రసాద్, ఏఈఓలు జయకుమారి ఎన్. మహేష్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, పి. శ్రీనివాస్, ఎన్. నరేందర్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్ది కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

**నర్సంపేట ఆగస్టు 6 (ప్రజా తీర్పు)**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నర్సంపేట పట్టణ కమిటీ సభ్యులు నల్లబెల్లిలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు.ఫెడరేషన్ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తెలంగాణ ఉద్యమంతో పాటు నర్సంపేట ప్రాంత అభివృద్ధి, ప్రజా సేవలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా జర్నలిస్టులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అరవింద్,శ్రీనివాస్,రవితేజ, శ్రీకాంత్,రమేష్,కృష్ణ,నరేష్,జఫ్ఫార్,సునీల్ భూక్యా వెంకట్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధనౌక గద్దర్.. మూడవ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) ఆగస్టు 6**



ప్రముఖ కవి డా.,కొమిరేసాకీ బయ్యారం. జిల్లా కేంద్రంలో తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా జంపాల చక్రధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయకుడు ,రచయిత కోమిరె సాకీ గద్దర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కొమిరే సాకీ మాట్లాడుతూ ఎవరి కష్ట ఫలితం వారికి దక్కేలా, ఒక్క మనుషులే కాదు సమస్త జీవరాశులూ ఒక్కమాటలో చెప్పాలంటే స్వేచ్ఛగా జీవించగలిగే సమసమాజ స్థాపనే ధ్యేయంగా దళిత,పీడిత ప్రజల శత్రువులే తన శత్రువులుగా గద్దరన్న ప్రయాణం సుదీర్ఘమైనదని.త్యాగాలతో మాత్రమే ఈ లక్ష్యసాధన సాధ్యమని ప్రాణత్యాగం సైతం అనివార్యమని శత్రులెవరో మిత్రులెవరో కూడా గద్దరన్నకు స్పష్టమేననీ తెలిపారు.గద్దరన్న చివరాంకంలో విప్లవోద్యమ సైద్ధాంతిక భిన్నాభిప్రాయంతో బయటికి వెళ్లినప్పటికీ నూటికి 90% ఉన్న మూగజీవుల ఆర్తిని ఆవేదననీ కష్టసుఖాల్ని పలికే ప్రచార సాధనం గానే గద్దర్ అస్తిత్వ ప్రయాణం సాగిందని అన్నారు ప్రపంచ సాహితీ సాంస్కృతిక చరిత్రలో ఒక అపురూప సన్నివేశం గా ,భారతదేశ ప్రత్యామ్నాయ ప్రజాస్వామిక ఉద్యమాలనుంచి ఉవ్వెత్తున ఎగిసిపడిన కళాకెరటంగా గహఅసమానతల అంతం కోసం సాగిన అలుపెరగని గొంతుకని కొనియాడారు. అనేకానేక రూపాల్లో ఉన్న దోపిడీ వ్యవస్థ పైన ఎక్కుపెట్టిన ప్రజాయుద్ధం పాట.మహత్తర మార్పు కోసం చావుని కూడా లెక్కచేయని త్యాగజీవితం. ప్రపంచ ప్రజాపాటనే శాసించిన జిమ్మేదారి కోయిల గద్దర్ అంటేనే పోరు బాట.సజీవ ప్రజాజీవన భాణీయని అన్నారు. గద్దర్ ఆధునిక జానపదీయుడు, రాజకీయ వచనాకారుడు, వర్తమాన జీవన పోరాట తాత్వికుడు. మౌఖిక సాహిత్య దృశ్యకవి. శ్రామిక సంగీత సాధకుడు. నిత్య కాలజ్ఞాన సంభాషికుడు. సంస్కృతికి, సాహిత్యానికి,సంగీతానికి, జీవితానికి, పోరాటానికి మధ్య గీతలు చెరిపేసి, తానే అన్నీఐపోయి ప్రజా రంగస్థలంపై ఈ దేశం సామూహిక సామాజిక ఆత్మని అభినయంతో ఆవిష్కరించిన అరుదైన వీధి బాగోతికుడు.గద్దర్ భారతీయ ప్రజాసాహితీ సంస్కృతిని విప్లవగానం చేసిన ప్రజావాగ్గేయకారుడని శ్లాఘించారు. గద్దర్ ఈ దేశ సాహితీ సాంస్కృతిక పరంపర జ్ఞానగానం. వేమన నీతి పలుకువి, వీరబ్రహ్మం కాలజ్ఞాన వాక్కువి, కబీర్ దోహావి, రవిదాస్ బేగం పురానివి, తుకారం ఏక్ తారావి, ఒగ్గు కథకుడి గొంగళివి, డెక్కలోళ్ళ జమడికవి, వీరుల యక్షగానానివి, యానాదుల వీధి బాగోతికుడివి, పింజారి నాజర్ బుర్రకథవి,మండే మాదిగ డప్పువి,ఆదివాసీల రేలారేలనృత్యానివి, లంబాడీల హోలియా హోళీవి, ముస్లిం సలాముల కవ్వాలీవి, అంటరాని వసంత గీతానివి,ఇన్నిన్ని జానపదరీతుల సహజ సంగీత సంగమంగా సాగిన సామాజిక గమనానివి. ఈ దేశ జనజీవితాలన్నీ నీ పాటలే. కూలీలు,కార్మికులు, ఆదివాసీలు, దళితులు, స్త్రీలు, రైతులు, శ్రామికులు, చేతి వృత్తి వాళ్ళు ఒక్కరేమిటి భారతదేశ భాగ్యసీమలో భుక్తి దొరకని అభాగ్యులంతా నీ పాట లేగా అంటూ కీర్తించారు. దండకారణ్యంలో, గోండుల గూడేల్లో రగల్ జెండా,ఆర్ఇసీలో, ఉస్మానియాలో, నిజాం కాలేజీలో, సెంట్రల్ యూనివర్సిటీలో, జేఎన్యూలో, నువ్వో ప్రజా విశ్వవిద్యాలయ పాఠానివిగా.. కారంచేడు కుల దురహంకారానికి ఎదురు నిలిచి గాండ్రించిన దళిత పులివి. చుండూరు రక్తక్షేత్రంలో ఏపుగా పెరిగిన వెదురు వనానివి. బొంబాయిలో,కలకత్తాలో, మద్రాస్ లో, ఈ దేశ ప్రధాన నగరాల్లో, మురికివాడల్లో, పల్లెల్లో, ఇరుకు గల్లీలో పోరెత్తి పారిన ప్రవాహ యుద్ధ గానానివి. నువ్వు శ్రీకాకుళం,ఇంద్రవెల్లి, జగిత్యాల,కారంచేడు తెలంగాణా... చరిత్ర ప్రతీ మలుపులో నువ్వే. గోచి గొంగళి చుట్టుకుని కాళ్లంతా పదాల గజ్జెలెట్టుకొని, ప్రజల జెండా కర్రతో ప్రదర్శనా సాము చేస్తూ, డప్పుల దరువుల మధ్య, జనం గుండె చప్పుళ్ళని అలుపెరగని ఆటపాటలతో, సిరిమల్లె పువ్వులా పలకరింతలతో, చెదిరిన జుట్టుని కూడా 'హా' దిక్కారంతో తలెగరేస్తూ నిండు ఆత్మగౌరవ పోటెత్తిన పోరు హోరువోలే ఎంత చక్కగున్నావే అందమైన అంటరాని ఆత్మీయుడవై..జనం గుండెల్లో ప్రజాచరణమై పల్లవిస్తుంటావులే!! చావు అంచు మీద కూడా గద్దరన్న ప్రజాపాట కొనసాగింపుకోసం ఎంత వెంపర్లాడావోకదా! "మూగబొయిన గొంతులో రాగమెవరు తీసేదరో..ఆ చిన్నబొయిన సేతి కర్రతో సాము ఎవరు చేసేదరో ".. ఆ తుపాకులకు ఎదురు నడిసినా.. తూట ఎవరు దాసెదరో.. ఆతూట ఎవరు దాసెదరో "…. ఇలా గద్దరన్న తెలుగు సమాజంలో మమేకమైన పేరు. ప్రపంచ మహాకవి, పోరాట యోధుడు, సంగీత సాగరుడా నీ నిలువెత్తు గాయాల గేయం ముందు నంది అవార్డులు, జ్ఞానపీటలు, నోబెల్, గ్రామీస్, ఆస్కార్లు దిగదుడిపే. ప్రపంచ పీడిత ప్రజల్లో ఎప్పటికీ నిలిచిపోయే నీ పాటని అందుకోలేని తూకపురాళ్లు, తీర్పురాయుల్లు చారిత్రక మరుగుజ్జులుగానే మిగిలిపోతాడన్నారు. గద్దరన్న జననాట్యమండలిగా, ప్రజా కళామండలిగా, విప్లవ వీరుడిగా, దళిత గర్జనగా, మాదిగ హక్కుల దండోరాగా, నీలి జెండాగా, తెలంగాణ ధూంధాం గా, మహాకవిగా, ప్రజావాగ్గేయకారుడిగా, రాజకీయ కామెంటేటర్గా, సాంస్కృతిక సేనానిగా, పౌరహక్కుల నాయకుడిగా, శాంతి దూతగా, రాజ్యాంగ పరిరక్షకుడిగా, పంచశీల పరివ్రాజకుడిగా ప్రజల్లో వెలిగావు. నువ్వు నడుస్తున్న ప్రపంచ చరిత్రవు. నీవు ప్రజాజీవితానివి, గాయానివి, పోరాటానివి, మనిషితనానివి,విముక్తి సందేశానివి,అంటరాని ఆత్మగౌరవానివి. నీ పాటలేని మేంలేం. ఓ బహుజన కెరటమా ఈ పీడిత ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ విముక్తి గీతమై నిలిచే ఉంటావు. ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణా సాధనే లక్ష్యంతో సామాజిక న్యాయశక్తులు,విప్లవ శక్తుల ఉమ్మడి ఆకాంక్షల వేదికలో, పీడిత,తాడిత బహుజనం గొంతుగా నిలిచి తెలంగాణ ప్రజాఫ్రంట్ తొలి అధ్యక్షులుగా, కొంతకాలం భాగస్వామ్యంగా పనిచేసిన గద్దరన్నకు మూడవ వర్ధంతి సందర్భంగా వినమ్రంగా నివాళులు.జోహార్లు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న,జెర్రీ పోతుల వెంకన్న,గుడె విరన్న,నిలేష్ రాయ్, గంధసిరి వేణు, ముంజల రాజేందర్, గండి,వీరేందర్, నూనె శ్రీనివాస్, సామెల్, మాదర బోయిన యాకయ్య,



# సనాతన భారత చరిత్ర సారమే పురాణాలు

**బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

**కోరుట్ల, ఆగస్టు 6 (ప్రజాతీర్పు)**

సనాతన భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, చరిత్రకు సంబంధించిన సాక్ష్యాల సారమే అష్టాదశ మహాపురాణాలని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు.సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం ఆరో రోజు గురువారం సాయంత్రం కోరుట్ల వాసవి కళ్యాణ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వరశర్మ ప్రవచనం చేస్తూ, గడిచిన యుగాల్లో వేలాది సంవత్సరాల కాలగమనంలో ఎన్నో తరాలు గతించాయని తెలిపారు.గత చరిత్ర నుంచి భవిష్యత్ తరాలకు అవసరమైన సనాతన ధార్మిక విషయాలను వ్యాస భగవానులు అష్టాదశ మహాపురాణాలుగా విభజించి అందించారని పేర్కొన్నారు. ఏ ఒక్క పురాణాన్ని చదివినా, విన్నా సనాతన ధార్మిక వైభవం, సంస్కృతి, జీవన విధానం గురించి అవగాహన కలుగుతుందని అన్నారు. వ్యాస భగవానులు భారత జాతికి అందించిన అద్భుత వరమే అష్టాదశ మహాపురాణాలని వివరించారు.కార్యక్రమానికి ముందు సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంద్ర దిలీప్‌రావు, విశ్రాంత మండల విద్యాధికారి రుద్ర మాణిక్యం దంపతులు గురువందనం చేశారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ పడిగెల పవన్, నిర్వాహకులు రాచమడుగు శ్రీనివాసరావు, చౌదరి సూర్యకాంత్, ఎల్మి బుచ్చన్న, మంచాల రాజలింగం, చౌదారపు శ్రీనివాస్, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, చక్కరి వెంకటేశ్వర్లు, రుద్ర సుధాకర్, గొడ్డుబర్ల చంద్రశేఖర్, గుండేటి భృగు మహర్షి, ఓసారి చిన్నరాజన్న, చౌదరి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు గల్లీలో మోడల్ స్కూల్... విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా?

**(జక్కుల ఫాల్గుణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు) ఆగస్టు 6**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదరబస్తీలో అత్యంత ఇరుకైన గల్లీలో కొత్తగూడెం మోడల్ స్కూల్ నిర్వహిస్తుండటంపై స్థానికులు, విద్యాసంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల చుట్టూ భవనాలు దగ్గరదగ్గరగా ఉండటంతో అగ్నిప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే ఫైర్ ఇంజిన్ పాఠశాల వద్దకు చేరుకోవడం కష్టమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రాంతంలో పాఠశాల నిర్వహణకు అవసరమైన ఫైర్ ఎన్‌ఓసీ, భవన భద్రతా ధ్రువీకరణ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు వంటి భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలులో ఉన్నాయా? సంబంధిత శాఖలు అన్ని నిబంధనలు పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇచ్చాయా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందుగానే సంబంధిత అధికారులు పాఠశాలను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని, విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, విద్యాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఘన నివాళులు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 06**



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 6**




ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ చిత్రపాటనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు జరిగాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధి కి బాటలు పడినాయని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న. కౌన్సిలర్ లు గుణగంటి హేమ సతీష్, మన్నెం అరుణమల్లేష్, తహెర్ మున్నీర్ , ధరావత్ విజయ, నాయకులు బండారు వెంకన్న,పోతురాజు అనిల్, మున్సిపల్ ఇ ఇ కిరణ్, డి ఇ ప్రణయ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మాధవి, గౌసుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ లు యాదగిరి, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 6**



జిల్లాలో భూభారతి ఆపరేటర్లుగా ఎంపిక కాబడిన జూనియర్ సహాయకులు భూభారతి పోర్టల్ పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి పోర్టల్ వినియోగం, విధివిధానాలపై జూనియర్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి పోర్టల్ ద్వారా భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సేవల వేగం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శిక్షణలో బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుని, పోర్టల్‌లోని అన్ని మాడ్యూళ్లపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పరిష్కరించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. భూభారతి పోర్టల్ నిర్వహణలో ఖచ్చితత్వం, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ సేవల అమలులో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు, పరిశీలన, డిజిటల్ ప్రాసెసింగ్, భూ రికార్డుల నిర్వహణ, వివిధ సేవల అమలు, సాంకేతిక అంశాలు, సమస్యల పరిష్కార విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, రెవెన్యూ శాఖ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, వివిధ మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి ఆర్థిక సహాయం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్

- 20.000సహాయం చేసి మానవత్వం చాటిన కోరం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 06**

టేకులపల్లి :బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పోశం వీరబాబు కుమార్తె లికావ్యఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి కావ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారి చికిత్స నిమిత్తం వెంటనే రూ.20,000/- ఆర్థిక సహాయాన్నిఅందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కోరం సురేందర్ సహాయానికి స్పందించిన చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలవడం మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అనిఅన్నారు.




## జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని వేడుకలు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 6**

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని గురువారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగ్8నది. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డిసిఆర్బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలి, ఆర్ఐ జానయ్య, ఆర్ఎస్ఐ లు సురేష్, రాజశేఖర్, సాయిరాం, అన్వర్, అశోక్, సీసీ సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



## గంజాయి ముఠా అరెస్ట్

**నర్సంపేట రూరల్ఆగస్టు 06, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నిన్న అనగా తేదీ 05/06/2026 రోజు మధ్యాహ్న సమయంలో ఒక బొలెరో వాహనంలో ఒడిశా రాష్ట్రం నుంచి భద్రాచలం-మహబూబాబాద్ -నర్సంపేట్ మీదుగా గంజాయి హైదరాబాద్ కు తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఎస్సై అరుణ్ మరియు సిబ్బందితోమహబూబాద్ బైపాస్ రోడ్ లో మాటు వేసి అట్టి బొలెరో వాహనం ను పట్టుకోవడం జరిగింది అందులో వస్తున్న ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి పారిపోగా ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది వారు బొలెరో వాహనం కింది భాగంలో ప్రత్యేక బాక్సులను అమర్చి గంజాయిని అందులో పెట్టి రవాణా చేస్తున్నారని చెప్పగా వాటిని తహసిల్దారు సమక్షంలో తీసి స్వాధీనపరచుకోవడం జరిగింది పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల పేర్లు అమృత బైద్యాయ్ మరియు పుజూర్ రాయ్ తీ/శీ మల్కనగిరి జిల్లా , ఒరిస్సా రాష్ట్రం. వీరి వద్ద నుండి 14 లక్షల విలువచేసే 28 కేజీల ఎండు గంజాయి మరియు రెండు సెల్ ఫోన్లు బొలెరో వాహనం ను స్వాధీనపరచుకోవడం జరిగింది. గంజాయి రవాణాను అడ్డుకున్న నర్సంపేట పోలీసు వారిని ఏసిపి నర్సంపేట రవీందర్ రెడ్డి గారు అభినందించడం జరిగింది. అరెస్ట్ చేసిన నిందితులను ఈరోజు కోర్టు లో హాజరుపర్చి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## తల్లి పాలే బిడ్డకు ఆరోగ్యం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఆగస్టు6**



రేపాక అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కాతం మల్లేశం మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో ముఖ్యమని, తల్లి పాలలో శిశువుకు రోగానిరోధక శక్తినిచ్చే పోషకాలు ఉంటాయని ఆయన తెలిపారు. పుట్టినప్పటి నుండి శిశువుకు మొదటి ఆరు నెల్ల వరకు తల్లి పాలు అవసరమని, తల్లి పాలతోనే శిశువులో ఆరోగ్యాకరమైన ఎదుగుదల ఉంటుందని అనంతరం చిన్నారులకు అక్షరభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అంగన్వాడి టీచర్ మీసాల హంసలీల, ఏఎన్ ఎం జయ, ఆశాకార్యకర్త పద్మ, తల్లులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీలు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వెల్లడి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 6**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన 'ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకగా, తప్పుల్లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వి సి హాల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల నమోదు మరియు సవరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం జూలై 24 తో ముగియాల్సిన బీఎల్‌ఓల ఇంటింటి సర్వే గడువును, క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ఆగస్టు 10 వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన ప్రకటించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని, సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తి అయినదని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండటం, చనిపోయిన వారి పేర్లు అలాగే ఉండటం వంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు బీఎల్‌ఓ, బియల్ఎ లతో అవగాహన చేసుకుని ఆగస్టు 10వ తేదీ వరకు గడువు ఉన్నందువలన తప్పులు లేకుండా చూసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను ధ్రువీకరించుకోవాలన్నారు. 2026 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమీక్షలో కొత్త పోలింగ్ స్టేషన్ల పై రాజకీయ పార్టీ నాయకులతో చర్చించడం జరిగింది. జిల్లాలోని ఓటర్లు తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, బీఎల్‌ఓలు ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకుని, ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సి సెక్షన్ సూపరింటెంట్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నుండి సిహెచ్ రాజేశ్వరరావు,బి జె పి నుండి చల్లమల్ల నరసింహ, ఎండి హాబిద్, బి ఎస్ పి నుండి ఎం.స్టాలిన్, బిఆర్ఎస్ నుండి కరుణాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నుండి డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి


- పాత పెట్రోల్ బంక్ చౌరస్తాను 'గద్దర్ చౌరస్తా' గా నామకరణం చేసి విగ్రహం ఏర్పాటు చేయాలి..
- జాతీయ మాల మహానాడు.. ప్రజా సంఘాల డిమాండ్

**మంథని, ఆగస్టు-06 (ప్రజాతీర్పు)**

మంథనిలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో ప్రజా యుద్ధ నౌక, ప్రజా రచయిత గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ మాల మహానాడు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుగుల రాజయ్య మాట్లాడుతూ.. ప్రజా యుద్ధ నౌక, రచయిత గద్దర్‌ను కొనియాడారు. కింద గోచి, మీద గొంగడి వేసుకుని పాటనే తూటాగా మార్చి పీడిత వర్గాల గొంతుకగా నిలిచాడని అన్నారు. 1985లో కారంచేడు దళితుల హత్యాకాండకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు అండగా నిలిచాడని తెలిపారు. తన పాటలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమాజంలో మార్పు కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర పోషించి ఉద్యమానికి విశేష సేవలు అందించాడని పేర్కొన్నారు. గద్దర్ జ్ఞాపకార్థం మంథనిలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాకు "గద్దర్ చౌరస్తా" గా నామకరణం చేసి అక్కడ గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పల పోచమల్లయ్య, మండల అధ్యక్షుడు జంజర్ల రాజు, ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కౌన్సిలర్ నూకల కమల్, జంజర్ల గట్టయ్య, జంజర్ల లింగయ్య, ఎడ్ల కిష్టయ్య, పరుస బక్కయ్య, గోటికారి కిషన్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు ఆరోగ్యానికి తల్లిపాలే ఉత్తమ పోషణ

**మంథని, ఆగస్టు-06 (ప్రజాతీర్పు)**



మంథని మండలం వెంకటాపూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోట పోచయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు అమూల్యమైన వరమని అన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి తల్లి తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ ఆరోగ్య, పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ మాట్లాడుతూ... తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, ఆరు నెలల వరకు ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. అనంతరం ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పరిశుభ్రత పాటిస్తూ పిల్లల ఎదుగుదలను ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పర్యవేక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ మదనక్క, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. అలాగే పోషకాహారం, తల్లి--శిశు ఆరోగ్య సంరక్షణ, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 06**



భద్రాది కొత్తగూడెం :తెలంగాణ రాష్ట్ర సాధనయేతన ఊపిరిగా లక్ష్యంగా, ధ్యేయంగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ 92 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏ సి ఎం ఓ రమేష్, ఏపీవో పవర్ వేణుఎల్ టి ఆర్ డి టి మనిధర్, ఏ డి ఎం హెచ్ ఓడాక్టర్ సైదులు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కెనాల్ ఆక్రమణ

- అధికారుల ఆదేశాలు బేఖాతరు
- తోటి రైతులకు నరకం
- కెనాల్ భూమి కబ్జా.. ప్రశ్నిస్తే బెదిరింపులు

**నర్సంపేట రూరల్, ఆగస్టు 06, ప్రజా తీర్పు ప్రతినిధి:**



చంద్రయ్యపల్లి గ్రామ ప్రభుత్వ కెనాల్ భూములను అక్రమంగా ఆక్రమించి (కబ్జా చేసి), నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తూ తోటి రైతులను వేధిస్తున్న ఘటన చంద్రయ్య పల్లిలో తీవ్ర కలకలం రేపుతోంది. స్థానిక ప్రభుత్వ కెనాల్‌కు చెందిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని, దీనివల్ల కాలువ చివరి (టెయిల్ ఎండ్) భాగంలో ఉన్న రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?కాలువ ఆక్రమణలపై సంబంధిత నీటిపారుదల (మరియు రెవెన్యూ బాధితులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. అధికారులు స్వయంగా వచ్చి పరిశీలించి, ఆక్రమణలు తొలగించాలని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, సదరు కబ్జాదారులు ఏమాత్రం లెక్కచేయడం లేదు. అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, కాలువ సరిహద్దులను చెరిపివేసి అక్రమ నిర్మాణాలు/సాగును కొనసాగిస్తున్నారు. ?కాలువను ఆక్రమించడం వల్ల వర్షాల సమయంలో నీరు పొంగిపొర్లి పక్కనే ఉన్న ఇతర రైతుల పంట పొలాలను ముంచెత్తుతోంది. దీనిపై ప్రశ్నించిన తోటి రైతులతో దురుసుగా ప్రవర్తిస్తూ,దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగుతున్నారు. చట్టాన్ని, అధికారులనులెక్కచేయకుండా ప్రవర్తిస్తున్న వీరి వైఖరి వల్ల స్థానిక రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

**?కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేయడమే కాకుండా గ్రామ వాతావరణాన్ని దెబ్బతీస్తున్న సదరు వ్యక్తులపై జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు మరియు నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. కబ్జాకు గురైన కెనాల్ భూమిని రీ-సర్వే చేసి, ఆక్రమణలను తొలగించి సాధారణ సాగునీటి సరఫరానుపునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు





## వర్షాకాలంలోనూ ప్రజాసేవకు ఆటంకం కలుగరాదు సర్పంచ్ ఎం.రాజు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఆగస్టు 6**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇల్లంతకుంట గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది రక్షణ కోసం సర్పంచ్ ఎం .రాజు ఆధ్వర్యంలో రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలోనూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో కార్మికులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని సర్పంచ్ తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రెయిన్‌కోట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ ప్రజలు ఒగ్గు రమేష్, రాములు, సలీం, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన టీ డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టు బృందంలి
- పెద్ది స్వప్నకు మనోధైర్యంలి
- కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి న పాత్రికేయ బృందం

**నర్సంపేట రూరల్ ,నల్లబెల్లి, ఆగస్టు 06 ప్రజా తీర్పుప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాంతం కృషి చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి టీ డబ్ల్యూ జె ఎఫ్ బృందం గురువారం ఘనంగా నివాళులర్పించింది. నల్లబెల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించింది.

అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నను పరామర్శించిఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి లేని లోటు రాజకీయాలకు మాత్రమే కాకుండా తెలంగాణ సమాజానికే తీరని నష్టమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసినసేవలుచిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని అన్నారు. తనకు పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన ప్రజల పట్ల ఉన్న అంకితభావం, నిరాడంబర జీవనం, అందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శ్రీనివాస్, రవితేజ, శ్రీకాంత్, రమేష్, కృష్ణ, నరేష్, జాఫర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )ఆగస్టు 6**

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నేడు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎం . రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగం, పోరాటం, సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు రాకం సుమన్, నాయకులు ఒగ్గు రమేష్, ఎర్రోజు సంతోష్, అంగన్వాడీ టీచర్లు ఒగ్గు విజయ, బైరి అరుణ,కాసుపాక బాబాయి, మామిడి వందన మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి

**కురవి ఆగస్టు 06(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని మోదుగుల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో జరిగిన ప్రొఫెసర్ డాక్టర్.జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాల లో ఉపాధ్యాయులు కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పౌల్ట్రీ ఫార్మ్ దుర్వాసన దోమలు ఈగలు వస్తున్నాయని సివికా ఫామ్ ఎదుట ఎదుట గ్రామస్తుల ఆందోళన

- మెయింటెనెన్స్ సరిగా లేకనే దోమలు ఈగలు వస్తున్నాయని ఆందోళన వరుసగా రెండో రోజు నిరసన.

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 6**

మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివునూర్ గ్రామంలో గల సి వి కా పౌల్ట్రీ ఫార్మ్ వల్ల గ్రామం లో దుర్వాసన ఈగలు,పెరిగిపోయాయని పెద్ద శివునూర్ గ్రామస్తులు సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో పౌల్ట్రీ ఫార్మ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సర్పంచ్ నర్సిములు మాట్లాడుతూ గ్రామ శివారులోని సీవీకే పౌల్ట్రీ ఫార్మ్ వల్ల గ్రామంలోకి దుర్వాసన రావడంతో పాటు గ్రామం మొత్తం ఈగలు వ్యాపిస్తున్నాయని వాపోయారు. గత వర్షాకాలంలో సైతం గ్రామంలో విపరీతంగా ఈగలు పెరిగిపోయాయని పలువురు అనారోగ్యం బారిన పడ్డారని ఆరోపించారు. వెంటనే పరిశ్రమ నిర్వాహకులు దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే పౌల్ట్రీ ఫార్మ్ ను మూసివేయాలని పేర్కొన్నారు. మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేయగా పౌల్ట్రీ ఫామ్ కు సంబంధించిన నిర్వాహకులు ఎవరూ లేకపోవడంతో రెండు రోజుల తర్వాత నిర్వాహకులు గ్రామస్తులతో మాట్లాడుతామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ మల్లేశం నాయకులు సురేందర్, అప్పాల శేఖర్, ప్రశాంత్ నాగరాజు శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంజపడుగు గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 06**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని పై అధికారుల సూచనల మేరకు, గురువారం రోజున గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామంలో గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ కృష్ణ సాగర్ రెడ్డి.మండల రెవెన్యూ శాఖ సిబ్బంది ఆర్ఐ బాపురెడ్డి , జీపీఓ కిషన్ గారితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పద ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని ఎవరూ అక్రమంగా నిల్వ ఉంచరాదని గ్రామ ప్రజలకు సూచించారు. ఎస్సై శ్రీ కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా రెవెన్యూ అధికారులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా వెంకట్ రాథోడ్ ఘన నివాళులు.

**ములుగు జిల్లా ఆగస్టు 6(ప్రజా తీర్పు ప్రతినిధి వెంకట్ ):**



ములుగు : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా భూక్యా వెంకట్ రాథోడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని, భావితరాలు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి జయశంకర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని భూక్యా వెంకట్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ

**విచారణ పేరుతో స్థలాల పరిశీలించారు గ్రామస్తుల ఆరోపణ**



**హుస్నాబాద్ ఆగస్టు 06 రవీందర్ ప్రజాతీర్పు**

చిగురుమామిడి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి ఆదేశాల మేరకు రేకొండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం,అక్రమాలపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో చిగురుమామిడి ఎంపీఓ కిరణ్ కుమార్ గురువారం రేకొండలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా ఫిర్యాదులో పేర్కొన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలోని బోరు,చెరువు కట్ట వద్ద మొక్కల ధ్వంసం కాలిన చెట్లు తొలగింపు పేరుతో జరిగిన పనులను పరిశీలించారు.ఫిర్యాదులో పేర్కొన్న గ్రామ పంచాయతీ తీర్మానాలు,బిల్లులు, ఓచర్లు,మెజర్‌మెంట్ ఎంబి బుక్స్,బ్యాంకు లావాదేవీలు ఇండ్ల నిర్మాణాల అనుమతి పత్రాలు తదితర కీలక రికార్డులను అధికారులు పరిశీలించకుండానే విచారణ ముగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై ఎంపీఓ కిరణ్ కుమార్ ను వివరణ కోరగా గ్రామస్తులు చేసిన ఫిర్యాదుపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ చేపట్టి సంబంధిత నివేదికను పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులకు అందజేశామన్నారు.

# కొల్వాయి, కండ్లపెల్లి గ్రామాలలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల వేడుకలు

- తల్లిపాలు చంటి పిల్లలకు చాలా శ్రేష్టం
- ఐసీడీఎస్ సూపర్వైజర్ శైలజ

**బిర్పూర్ , ఆగస్టు 06 (ప్రజా తీర్పు)**



తల్లిపాలు చంటి పిల్లలకు చాలా శ్రేష్టమని మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ శైలజ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పురస్కరించుకొని గురువారం బీర్పూర్ మండలంలోని కొలువై కండ్లపెల్లి గ్రామాలలో తల్లిపాల అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, 5 నెలల గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంలు సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, పుట్టిన గంటలోపు ఇచ్చే మొదటి పాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, దీనివల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుందని సూచించారు. 6 నెలల తరువాత పిల్లలకు అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం తప్పనిసరిగా తినిపించాలని, అందులో ఐరన్, విటమిన్లు, మినరల్స్ ఉంటాయని అన్నారు. ఆకుకూరలు, అయోడిన్, పప్పుధాన్యాలు గర్భిణులు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ రంగు లక్ష్మణ్ వార్డ్ మెంబర్ నరేష్ పంచాయతీ కార్యదర్శి జోష్నా, ఎమ్మెల్ హెచ్ పి కే రాహుల్ శర్మ, ఏ ఎన్ ఎం మంగ, జయ,ఆశ రజిత, కృష్ణవేణి, రేణుక అంగన్వాడి టీచర్లు లక్ష్మి, లింగమ్మ, ప్రబలత, ప్రభుత్వ పాఠశాల టీచర్లు, ప్రసన్నకుమార్, శ్రీదేవి సర్పంచ్ తొగిటి సత్యవ్వ అంగన్వాడి టీచర్స్ పద్మ, శ్రీలత,కార్యదర్శి సురేష్, ఆశ సంధ్యారాణి ఉపాధ్యాయులు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

